జంగంపల్లి రంగనాయకుల గుట్టపై యజ్ఞం

జంగంపల్లిలోని రంగనాయకుల గుట్టపై యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

భిక్కనూరు, జనవరి 21 : అయోధ్యలో సోమవారం బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలోని రంగనాయకుల గుట్టపై వెలిసిన శ్రీరాముని శిలా విగ్రహం వద్ద ఆదివారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆర్యసమాజ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆచార్య నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రాణ ప్రతిష్ఠను విజయవంతం చేయాలి..

బీబీపేట్, జనవరి 21 : అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తులు విజయవంతం చేయాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు కోరారు. మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద ఆదివారం ట్రస్ట్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. సోమవారం అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తులు, నాయకులు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో అయోధ్య రామ మందిర్ తీర్థయాత్ర క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు, సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ, జనవరి 21 : బాన్సువాడతోపాటు వ్యాపారులు తమ దుకాణాలు, వ్యాపారాలను సోమవారం స్వచ్ఛందంగా మూసి ఉంచనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ప్రతి ఇంటిపై కాషాయ జెండాలు రెపరెపలాడుతున్నాయి. ఇంటి గోడలపై జై శ్రీరామ్ నినాదాలు అచ్చులు పడ్డాయి. సోమవారం అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షించేందుకు యువజన సంఘాలు, గ్రామాల ఆలయ కమిటీలు వీడియో తెరలను ఏర్పాటు చేయనున్నారు. బాన్సువాడలోని పెద్ద హనుమాన్, పాత బాన్సువాడలో శ్రీ రామాలయం తదితర గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ఆలయాలను శుభ్రం చేసి లైటింగ్ ఏర్పాట్లు చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బాన్సువాడ, జనవరి 21 : బాన్సువాడలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ఇంగ్లిష్ మీడియంలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ.. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. 5వ తరగతిలో 80 సీట్లు మైనార్టీలకు, 10 సీట్లు రిజర్వేషన్ ప్రకారం నాన్ మైనార్టీలకు(ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ), బైపీసీలో 40 సీట్లకుగాను 30 సీట్లు మైనార్టీలకు, 10 సీట్లు నాన్ మైనార్టీలకు కేటాయించనున్నట్లు చెప్పారు. దరఖాస్తులకు ఫిబ్రవరి 6 చివరి తేదీ అని తెలిపారు. ముస్లిం విద్యార్థులకు ఉర్దూ, అరబ్బీ ప్రత్యేక తరగతులు ఉంటాయన్నారు. మిగతా సమాచారం కోసం 7331170814, 8333860782, 9000470417 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

యువతపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఆర్డీవో శ్రీనివాస్

తిప్పాపూర్ పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్

దేశాయిపేట్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న తహసీల్దార్ వరప్రసాద్

భిక్కనూరు, జనవరి 21 : భిక్కనూరు మండలం తిప్పాపూర్, రామేశ్వర్‌పల్లి, జంగంపల్లి గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను ఆర్డీవో శ్రీనివాస్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 18 ఏండ్లు నిండిన యువతీ యువకులకు ఓటరు జాబితాలో తప్పని సరిగా పేర్లు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 6, 7, 8 దరఖాస్తు ఫారాలతో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట భిక్కనూరు తహసీల్దార్ శివప్రసాద్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఓటరు నమోదు డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

బాన్సువాడ రూరల్, జనవరి 21 : ఓటరు నమోదు కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వరప్రసాద్ సూచించారు. 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మండలంలోని దేశాయిపేట్ గ్రామంలోని కేంద్రంలో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. బీఎల్‌వోలతో కలిసి ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఓటరు నమోదు, సవరణల కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలను తెలుసుకున్నారు. 2024 జనవరి ఒకటి నాటికి 18 ఏండ్లు నిండినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీంతోపాటు తప్పుల సవరణ, మార్పులు, చేర్పుల కోసం బీఎల్వోల వద్ద ఫారాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి, బీఎల్వోలు తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గాల ఎన్నిక

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

కామారెడ్డి, జనవరి 21 : జిల్లా కేంద్రంలోని స్వప్నలోక్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోడాల గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా మలావత్ దశరథ్, ఉపాధ్యక్షుడిగా రాజు, కోశాధికారిగా వజీర్ మారుతీరావు, కార్యదర్శులుగా రమేశ్, రాములు, సర్దార్‌రెడ్డి, సత్యనారాయణ, స్వామి, రామశంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల నిర్వహణ అధికారిగా పవన్‌కుమార్ వ్యవహరించారు.

బాన్సువాడ పట్టణ రెడ్డి సంఘం..

బాన్సువాడ టౌన్, జనవరి 21: బాన్సువాడ పట్టణ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని పట్టణంలోని లక్ష్మీనరసింహ కల్యాణ మండపంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అశోక్‌రెడ్డిని సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ ఇన్‌చార్జి రవీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యక్షుడిగా నర్సింహారెడ్డి, ప్రధానకార్యదర్శిగా రాజిరెడ్డి, కార్యదర్శిగా గంగారెడ్డి, కోశాధికారిగా లక్ష్మారెడ్డి ఎన్నికయ్యారు.

తిప్పాపూర్‌లో..

భిక్కనూరు, జనవరి 21 : మండలంలోని తిప్పాపూర్ గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంట లింగారెడ్డి, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా సాయిరెడ్డి, ఉపాధ్యక్షులుగా సురేందర్ రెడ్డి, గంగారెడ్డి, కోశాధికారిగా దుర్గారెడ్డి, గణేశ్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, బాపురెడ్డి ఎన్నికయ్యారు.

రాజంపేట్‌లో..

రాజంపేట్, జనవరి 21 : మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నరేశ్, ఉపాధ్యక్షులుగా గణేశ్, స్వామి, కార్యదర్శిగా మాణిక్య నాగరాజు, కోశాధికారిగా పిట్ల స్వామిని ఎన్నుకున్నారు. ప్రచార కార్యదర్శిగా బండారి సాయిలు, సలహాదారులుగా మల్లేశం, భూపతి, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శ్రీరామ శతకం పుస్తకావిష్కరణ

బాన్సువాడ టౌన్, జనవరి 21: బాన్సువాడ మండలం సోమేశ్వర్ గ్రామానికి చెందిన తెలుగు పండిట్ నాయిని రాములు రచించిన శ్రీరామ శతకాన్ని భీమన్న సాహితీ పీఠం ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక రామాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోత్వాల్ తుకారాంతోపాటు శ్రీ విపంచి సంస్థ అధ్యక్షురాలు గిరిజా గాయత్రీ, భీమన్న సాహితీ పీఠం అధ్యక్షుడు సుప్పని సత్యనారాయణ, హెచ్ఎం వెంకటరమణ, స్థానిక సర్పంచ్ పద్మా మొగులయ్య, ఆలయ ధర్మకర్త రఘుపతిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మొగులయ్య తదితరులు హాజరై రాములును అభినందించారు. అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీరామ శతకాన్ని ఆవిష్కరించడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యఅతిథులు

నేడు జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్ష

బాన్సువాడ, జనవరి 21 : తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో బాన్సువాడలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం జిల్లాస్థాయి గణితశాస్త్ర ప్రతిభా పరీక్ష నిర్వహించనున్నట్లు బాన్సువాడ డివిజన్ గణిత ఫోరం ఇన్‌చార్జి ఉపాధ్యాయుడు నీలం కుమారస్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో గణిత శాస్త్రంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు సోమవారం ఉదయం 11 గంటలలోగా బాలికల ఉన్నత పాఠశాలకు హాజరుకావాలని సూచించారు. జిల్లా స్థాయి ప్రతిభ పరీక్షను నిర్వహిస్తున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులతోపాటు గణిత ఉపాధ్యాయులు కూడా వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

చుక్కాపూర్‌లో భక్తుల సందడి

మాచారెడ్డి, జనవరి 21 : మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా నలుమూలలతోపాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఒడిబియ్యం, వెండితో చేయించిన పట్టెనామాలు, కోరమీసాలు, కండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నూతన వాహనాలకు ప్రత్యేక పూజలు చేయించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్‌రెడ్డి చెప్పారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భిక్కనూరు, జనవరి 21 : మండల కేంద్రంలోని బీరప్ప కుర్మ సంఘంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కుర్మ యువ చైతన్య సమితి సభ్యులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కుర్మ యువచైతన్య సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబల్ల సాయినిఖిల్, కుర్మ సంఘం అధ్యక్షుడు బోడ మల్లేశం, మల్లయ్య, యాదిరెడ్డి, సాయిలు, లింగం, మధు, మహేశ్, స్వామి, సురేశ్, శ్రావణ్, కుల పెద్దలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల సలహాదారుడిగా మాజీ మంత్రి షబ్బీర్ అలీని నియమించినందుకుగాను పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీబీపేట్ మండల కో-ఆప్షన్ సభ్యుడు ఆసిఫ్, కాంగ్రెస్ నాయకులు.
– బీబీపేట్, జనవరి 21

జాబితా నుంచి నకిలీ ఓటర్లను తొలగించాలి



పిట్లంలో దరఖాస్తును తీసుకుంటున్న బీఎల్వోలు, బంజపల్లిలో అధికారులకు సూచనలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ మను చౌదరి

నిజాంసాగర్, జనవరి 21: క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం నకిలీ ఓటర్లను జాబితా నుంచి తొలగించాలని అసిస్టెంట్ కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. మండలంలోని బంజపల్లి, సుల్తాన్‌నగర్ గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను ఆదివారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. బంజపల్లిలో కొత్తగా ఓటు హక్కు నమోదుతోపాటు మార్పులు, చేర్పులు, చిరునామా మార్పు కోసం 6,7,8 ఫారాలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. మృతి చెందిన వారి పేర్లను సంబంధిత కుటుంబీకుల అమోదంతో తొలగించాలని సూచించారు. బీఎల్వో, సూపర్‌వైజర్ల పనితీరు సరిగా లేదని, శాఖాపరమైన చర్యలు తప్పవని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుల్తాన్‌నగర్ ఓటరు నమోదు కేంద్రంలో సూపర్‌వైజర్ అశోక్ విధుల్లో నిర్లక్ష్యం వ్యవహరించాడని, ఓటరు చిన్నప్పటి ఫొటోనే అప్‌లోడ్ చేశారని, కొత్త ఫొటో ఎందుకు అప్‌లోడ్ చేయలేదని నిలదీశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అశోక్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటరు జాబితాను తప్పులు లేకుండా ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. ఆయనవెంట తహసీల్దార్ భిక్షపతి, గిర్దావర్ అంజయ్య, పంచాయతీ కార్యదర్శులు గంగారాం, సాయిలు తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రం సందర్శన..

రామారెడ్డి, జనవరి 21: మండలంలోని గొల్లపల్లి, రామారెడ్డి గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ రోజా ఆదివారం సందర్శించారు. బీఎల్వోలు కొత్తగా ఓటు హక్కు కోసం యువత నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి జనార్దన్‌తోపాటు కవిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలి..

పిట్లం, జనవరి 21: 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని పిట్లం గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి అన్నారు. పిట్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఎల్వోతో కలిసి కొత్తగా యువత నుంచి ఓటు హక్కు కోసం దరఖాస్తులను ఆదివారం స్వీకరించారు. బీఎల్వోలు అంకం శ్రీను, చెవుల శ్రీనివాస్, బసంత్ పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ..

బిచ్కుంద, జనవరి 21: ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా బిచ్కుందలో బీఎల్వోలు హన్మంత్‌రావు, వీరేశం, ప్రిసిల్లా, సుమలత, గణేశ్ యువత నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నిజాంసాగర్, జనవరి 21: మహ్మద్‌నగర్ మండలంలోని ధూప్‌సింగ్ తండా మాజీ సర్పంచ్ బలరాం నాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం నిర్వహించిన అంత్యక్రియల్లో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పాల్గొన్నారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ఆయనవెంట తండా సర్పంచ్ చందర్‌రాథోడ్, నాయకులు శ్రీనివాస్, ఉత్తమ్ రెడ్యానాయక్ ఉన్నారు.

బలరాంనాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న హన్మంత్‌షిండే

పరామర్శ..

బిచ్కుంద, జనవరి 21: బిచ్కుందకు చెందిన మైనార్టీ సీనియర్ నాయకుడు అసద్‌అలీ భార్య ఇటీవల మరణించింది. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే ఆదివారం పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ నాల్చార్ రాజు, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు బస్వరాజ్ పటేల్, సొసైటీ వైస్ చైర్మన్ యాదవరావు, నాయకులు డాక్టర్ రాజు, ధన్‌సింగ్, నాల్యర్ శ్రీనివాస్, మైపత్ హన్మాండ్లు, ఖలీం పాల్గొన్నారు.

శివాజీ విగ్రహానికి రంగులు

శివాజీ విగ్రహాన్ని శుభ్రం చేస్తున్న యువకులు

బిచ్కుంద, జనవరి 21: మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహానికి యువకులు ఆదివారం రంగులు వేశారు. విగ్రహాన్ని నాలుగేండ్ల క్రితం ఆర్య మరాఠాలు ఏర్పాటుచేశారు. దానిని మంచివార్ యోగేశ్ తన మిత్ర బృందంతో కలిసి శుభ్రం చేసి రంగులు వేశారు. కార్యక్రమంలో యోగేశ్, ఉప్పరి వెంకట్, అదెగాం సంజు, అవుసుల వెంకట్, రమేశ్, సన్ని, రాజు ముదిరాజ్, చిప్ప వెంకటేశ్, వెంకట్ గౌడ్, బంటు విఠల్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితురాలికి ఆర్థిక సహాయం

బాధితురాలితో మాట్లాడుతున్న నాయకులు

పిట్లం, జనవరి 21: మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామానికి చెందిన వడ్ల లక్ష్మి ఇల్లు నెల రోజుల క్రితం కాలిపోయింది. దీంతో బాధితురాలికి బుర్నాపూర్ గ్రామానికి చెందిన ఒర్రె రాజ్‌కుమార్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, విండో మాజీ చైర్మన్ సాయిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

పిట్లం, జనవరి 21: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు అన్నారు. మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీల్లో గెలుపొందిన బిచ్కుంద క్రికెట్ జట్టుకు మొదటి బహుమతి, పిట్లం జట్టుకు ద్వితీయ బహుమతిని అందజేశారు. యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి, మోహన్‌రెడ్డి, జంబిగె హన్మాండ్లు, సూరత్ రెడ్డి, హనుమ గంగారాం, బొడ్లరాజు, నజీర్, కరీం, శ్రీనివాస్‌రెడ్డి, ఇంరోజ్, శివకుమార్, సాయిరెడ్డి, మురళీగౌడ్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ట్రోఫీని అందజేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి, జనవరి 21: మండలంలోని మైనార్టీ గురుకుల జూనియర్ కాలేజీలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ మసూద్ అహ్మద్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాలేజీలో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ, ఎఈసీ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Satta Srinivas** S/o. Narsaiah, Age 58 Yrs, Occ:Business, R/o. H.No.1-5-290/1, Raja Nagar, Kamareddy town & District on mortgage of the Schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice.

SCHEDULE PROPERTY

Part of Open plot No.17 comprised under Sy No.518/A, 518/B, 518/C, 519/B & 519/C vide revised G.P.L.P. No.5/82 admeasuring 835.7 Sq.Yds (out of total extent 2942.5 Sq.Yds) situated at Adloor Village of Kamareddy Mandal, Kamareddy District (Now merged in Municipality, Kamareddy) Regn.Sub Dist Kamareddy and Regn.Dist Nizamabad (Subject matter to the Regd.Sale Deed Doct No. 3573/2012 Dtd.02.04.2012) **Bounded as below** : **North:** By Open Plot No.18, 18/A, 16/A & 30 feet wide road, **South:** By part of Plot No.17 of J.Lavanya, **East:** By Land of Neighbour, **West:** By Ramareddy Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subashnagar,Nizamabad,Cell:98480 94409.

అధికారులకు నెమలి అప్పగింత

ఎల్లారెడ్డి, జనవరి 21: మండలంలోని శివ్వానగర్ గ్రామ శివారులోని ముళ్లపొదల్లో ఆదివారం ఓ నెమలి చిక్కుకున్నది. గమనించిన గ్రామ యువకులు దానిని బయటికి తీసి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. గ్రామానికి చేరుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సవిత, సిబ్బందికి దానిని అప్పగించారు. కార్యక్రమంలో యువకులు శ్రావణ్, రమేశ్, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌బీవోకు నెమలిని అప్పగిస్తున్న యువకులు

రోడ్డు నిబంధనలు పాటించాలి

పిట్లం, జనవరి 21: మండలంలోని పిట్లం-బాన్సువాడ రహదారిపై హెడ్‌కానిస్టేబుల్ సాయాగౌడ్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై ఆదివారం అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఓంకార్, మారుతి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

ఎల్లారెడ్డి, జనవరి 21: మండలంలోని మొగులాన్ ఖేడ్ గ్రామంలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎస్ఎన్ రెడ్డి, బాలకిషన్, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలకు రామాలయాలు ముస్తాబు

ముస్తాబవుతున్న డోంగ్లీలోని రామాలయం

డోంగ్లీ/ నిజాంసాగర్/ గాంధారి, జనవరి 21: అయోధ్యలోని మందిరంలో బాలరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని నేడు(సోమవారం) నిర్వహించనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డోంగ్లీలోని రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపడుతున్నారు. తుకారాం మహరాజ్ ఆధ్వర్యంలో కీర్తనలు ఉంటాయని ఆలయ నిర్వాహకుడు నర్సింగ్ మహరాజ్ ఆదివారం తెలిపారు. నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఆలయాలను శుద్ధి చేశారు. తోరణాలు కట్టడం, ప్రతి ఇంటిపై జెండాలను ఏర్పాటు చేయడం, గోడలపై జై శ్రీరాం అంటూ పెయింటింగ్‌లు వేయడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. సోమవారం ఆలయాల్లో భజనలు నిర్వహించనున్నారు. గాంధారి రామాలయంలో అన్నదానం ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, UMARMOIZ AHMED S/o. KHAJA MOIZUDDIN AHMED MOHAMMED (Old Name) R/o.H.No.4-11-10,Islampura, Kamareddy (V&M) Dist.I have changed my name as "UMAR MOIZ AHMED S/o MK MOIZ AHMED" (New Name) as per my Aadhar & SSC memo.
NTZ-324654

మెమో పోయినది

★కే.రేణుక తండ్రి హనుమంతు ఇ.నెం.5-71/12 గ్రా॥& మం॥ బిచ్కుంద, జి॥ కామారెడ్డి నా యొక్క ఒరిజినల్ పదవతరగతి మెమో, ఇంటర్మీడియట్ మెమోలు తేది:11-12-2023 న బిచ్కుంద నుండి బాన్సువాడకు బస్సులో వెళ్ళేటప్పుడు పోయినవి. దొరికినవారు సంప్రదించు సెల్:80082 03608
NTZ-324655

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును

EDUCATION

★**Admissions:** రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.